## 108 వాహనంలో మహిళ ప్రసవం



**పుల్‌కల్, జనవరి 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లాల్‌సింగ్ తండాలో గర్భవతి రామావత్ బిందు(24)కు శుక్రవారం పురిటినొప్పులు రావడంతో భర్త రామావత్ సునీల్ 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో పుల్‌కల్ నుంచి అంబులెన్స్ వచ్చి రామావత్ బిందును అంబెలెన్స్‌లో ఎక్కించుకుని పుల్‌కల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో పురిటినొప్పులు ఎక్కువై అంబులెన్స్‌లోనే మగ బిడ్డకు జన్మనిచ్చింది. బాలుడికి జన్మనిచ్చాక బాలింతను, చిన్నారిని ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. గర్భిణి బిడ్డకు జన్మనిచ్చేందుకు సహకరించిన ఈఎంటి అనుదీప్, ఫైలెట్ నర్సప్పలను గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## మిల్క్ చిల్లింగ్ సెంటర్ స్థలాన్ని కబ్జా నుంచి కాపాడండి

### -సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు పాల ఉత్పత్తిదారుల సంఘం వినతి

**జహీరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:**

జహీరాబాద్ పట్టణంలోని విజయ డైరీ మిల్క్ చిల్లింగ్ సెంటర్ స్థలాన్ని కొందరు అక్రమార్కులు కబ్జా చేసేందుకు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని, కబ్జా చేసిన స్థలాన్ని కాపాడాలంటే జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు శుక్రవారం పాల ఉత్పత్తిదారు సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని ప్రభుత్వ స్థలయ అయిన సర్వే నంబర్ 147లో మిల్క్ చిల్లింగ్ సెంటర్‌కు చెందిన స్థలాన్ని కమల్ పల్లోడ్ రాత్రికి రాత్రి ఆక్రమించి ఫెన్సింగ్ వేశారని ఆందోళన వ్యక్తం చేశారు.

కమల్ పల్లోడ్‌కు చెందిన భూమి సర్వే నంబర్ 146లో ఉందని, అయితే 147 సర్వే నంబర్‌లోని స్థలాన్ని కబ్జా చేసినా అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహించడం సరికాదన్నారు. డిసెంబర్‌లో డిప్యూటీ డైరెక్టర్, అసిసెనంట్ డైరెక్టర్‌లతో తనకు అనుకూలంగా సర్వే చేయించుకున్నారని పల్లోడ్ తీరుపై విరుచుకుపడ్డారు.



కలెక్టర్‌ను కలిసి పూలమొక్కను అందిస్తున్న సిపి సాధన రష్మీపెరుమాళ్

## సిద్దిపేట సిపిగా సాధన రష్మీపెరుమాళ్

### మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలిసి పూలమొక్క అందజేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా నూతన పోలీసు కమిషనర్‌గా సాధన రష్మీ పెరుమాళ్ శుక్రవారం సీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కె.హైమావతిని మార్యదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. 2019 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన ఆమె హైదారాబాద్ నార్త్‌జోన్ డిసిపిగా పనిచేసి బదిలీపై జిల్లాకు సీపీగా విచ్చేశారు. ఇక్కడ సిపిగా పనిచేసిన విజయ్‌కుమార్ ఎస్‌బి జాయింట్ కమిషనర్‌గా హైదారాబాద్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. అంతకుముందు గౌరవ వందనాన్ని స్వీకరించి బాధ్యతలు చేపట్టిన సీపీ సాధన రష్మీపెరుమాళ్‌ను అడిషినల్ డిసిపి కుశాల్కర్, ఎఆర్ అడిషనల్ డిసిపి సుభాష్‌చంద్రబోస్, ఎసిపిలు రవీందర్‌రెడ్డి, నర్సింహులు, సదానందం, సుమన్‌కుమార్, పోలీసు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలను అందజేశారు. అనంతరం సీపీ కార్యాలయంలోని అన్ని విభాగాలను సందర్శించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మరింత మెరుగైన సేవలు అందించాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సీపీ సూచించారు.

### శ్రీ విద్యాధరి క్షేత్రాన్ని దర్శించుకున్న పోలీస్ కమిషనర్...

**వర్గల్, జనవరి 9 (ప్రభాతవార్త):** వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్రంలో శుక్రవారం సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ రష్మీ పెరమాళ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు పోలీస్ కమిషనర్‌ను అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వర్గల్ శ్రీ విద్యాసరస్వతి క్షేత్రాన్ని దర్శించుకున్నారు.

### మన పండగలు మన సంస్కృతిని భావితరాలకు తెలియజేయాలి : ఎమ్మెల్యే హరీష్‌రావు



విజేలతకు బహుమతులు అందిస్తున్న హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, జనవరి 9, ప్రభాతవార్త:** మన పండగలు మన సంస్కృతిని భావితరాలకు తెలియజేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద కాలనీ శారదా నికేతన్ స్కూల్‌లో కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో హరీష్‌రావు పాల్గొని మాట్లాడారు. కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం అద్భుతమైన మంచి కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. చిన్న పిల్లలకు బోగి పండ్లు, బోగి మంటలు, ఆడపడుచుల రంగు రంగుల ముగ్గులు, యువకుల ఉత్సాహం కోసం పతంగులు ఇలా ఒకే దగ్గర పండుగ ప్రతీకగా కార్యక్రమంచేశారని పేర్కొన్నారు. ముందస్తు సంక్రాంతి వేడుకలు జరిపిన అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ధర్మవరం స్వప్న, కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, పార్టీ ప్రతినిధులు రాధాకృష్ణశర్మ, మల్యాల బాల్‌రాజు, శ్రీహరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### అధికారులు విధులను పారదర్శకంగా నిర్వహించాలి

#### మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ టౌన్ జనవరి 9, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియ త్వరలో విడుదలవుతున్న నేపథ్యంలో నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్షించారు. గత పంచాయతీ ఎన్నికల నిర్వహణ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు ఏ సమయంలోనైనా నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని సంసిద్ధంగా ఉండాలన్నారు. నోటిఫికేషన్ విడుదలైన దగ్గర నుంచి విధులు కేటాయించిన నోడల్ అధికారులు బాధ్యతగా వారి విధులు నిర్వహించాలని సూచించారు. మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్స్ రోల్ కీలకమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్స్ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### న్యాల్‌కల్ జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం బదిలీ

**న్యాల్‌కల్, జనవరి 9, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలంగా ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న సచ్చితానందరెడ్డి బదిలీపై వెళుతుండటంతో శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడానికే
# స్పోర్ట్స్ యూనివర్శిటీ
### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్



మాట్లాడుతున్న మంత్రి ప్రభాకర్‌గౌడ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ యూనివర్శిటీ తీసుకవచ్చి స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేసిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సిద్దిపేటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం సిఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీసి వారికి శిక్షణ ఇచ్చి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ సంకల్పం తీసుకుంటే సరిపోదని క్రీడల పట్ల ఆసక్తి నైపుణ్యం ఉన్న ఆటలకు అనుగుణంగా విద్యార్థులు శిక్షణ తీసుకోవాలని సూచించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీ మాత్రమే కాకుండా జిల్లాలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రపంచంలో, దేశంలో అనేక క్రీడల్లో అవార్డులు తీసుకుని కీర్తి పొందిన వారు గ్రామీణ స్థాయి నుంచి వచ్చిన వారేనని తెలిపారు. ఆటలు ఆడి రాణిస్తే నేరుగా గ్రూప్-1 డిఎస్పీ ఉద్యోగాలు ఇచ్చామని క్రికెట్ ఆడిన సిరాజ్‌కి డిఎస్పీ ఉద్యోగ అవకాశం వచ్చిందని గుర్తుచేశారు. గ్రామీణ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో జరిగే సిఎం కప్ టోర్నీలో విద్యార్థులు రాణించాలన్నారు. కలెక్టర్ కె.హైమావతి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి వెంకటనర్సయ్య, కాంగ్రెస్ నాయకులు ఎం.డి.ఇమామ్(అత్తు), బొమ్మల యాద గిరి తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

## ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**సిద్దిపేట రూరల్, జనవరి 9,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ల్యాండ్ అండ్ అట్రాసిటీ కేసులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పారదర్శకంగా పనిచేసి పేదలకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో 2022 నుంచి 2025 వరకు 355 అట్రాసిటీ కేసులు నమోదు కాగా 328 కేసుల్లో బాధితులకు పరిహారం అందించామని వివిధ కారణాల వల్ల 27 కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జిల్లా అధికారులు గురుకుల పాఠశాలలను పరిశీలించి విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. జనవరి నెలాఖరులోగా ఎస్సీ, ఎస్టీ కేసులు పరిష్కరించాలన్నారు. కలెక్టర్ హైమావతి, సీపీ సాధన రష్మీపెరుమాళ్ తదితరులు మాట్లాడారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్లు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, కొంకట లక్ష్మీనారాయణ, అడిషనల్ డిసిపి, ఆర్డీఓలు, ఎసీపీలు, వివిధశాఖల అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

### ఎస్టీ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి

#### ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న శంకర్

**గజ్వేల్, జనవరి 9 (ప్రభాతవార్త):**

గజ్వేల్ పట్టణంలో ఉన్న ఎస్టీ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ ల్యాండ్, అట్రాసిటీ కేసులపై జరిగిన సమావేశంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పాల్గొని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ హైమావతికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గజ్వేల్‌లో ఉన్న ఎస్టీ హాస్టల్‌కు ప్రహరీ గోడ లేక విద్యార్థులకు భయాందోళనకు గురవుతున్నారని, గతంలో సైతం జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని కోరారు. ప్రహరీ గోడ నిర్మాణానికి నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని జిల్లా కలెక్టర్ సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్‌ను కలిసిన జీఎంఆర్

### సబ్ కలెక్టర్‌ను కలిసిన జీఎంఆర్

**నారాయణఖేడ్, జనవరి 9 ప్రభాతవార్త :** పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమాహారతిని జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుల్జపు మచ్చేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సబ్ కలెక్టర్‌తో చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు-ప్రజాప్రతినిధుల సమన్వయం ఎంతో అవసరమని జీఎంఆర్ తెలిపారు. ఈ భేటీలో రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి,ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అమ్య్ర నాయక్, నారాయణఖేడ్ మున్సిపల్ 4వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, సందుపట్ల రాములు,హన్మండ్ల తదితరులు పాల్గొన్నారు.

### సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అలవేణి నరసింహారెడ్డి ప్రమాణ స్వీకారం

#### హాజరైన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సదాశివపేట, జనవరి 9 (ప్రభాతవార్త):** పట్టణంలో శుక్రవారం సదాశివపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మస్క అలవేణి నరసింహారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జయప్రకాశ్‌రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై నూతన చైర్మన్‌ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సదాశివపేట మార్కెట్ కమిటీ పరిధిలో రైతులకు న్యాయమైన ధరలు లభించేలా, మార్కెట్ మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వ్యవసాయ మార్కెట్లను ఆధునీకరించి రైతులు, వ్యాపారులకు అన్ని సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు.అలవేణి నరసింహారెడ్డి నాయకత్వంలో సదాశివపేట మార్కెట్ కమిటీ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన చైర్మన్ అలవేణి నరసింహారెడ్డి మాట్లాడుతూ, తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని, మార్కెట్ అభివృద్ధితోపాటు పారదర్శక పాలన అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

**నాగల్‌గిద్ద, జనవరి 9, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, రెగ్యులర్ మండల విద్యాధికారిని నియమించాలని, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యా సంఘం రాష్ట్ర కార్యదర్శి సంతోష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన నాగగ్‌గిద్దలోని ప్రభుత్వ పాఠశాలలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన ఆరు డిఏలను వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారర్ సంగ్రాంరెడ్డి, శంకర్, మారుతి, కాశీరాం, మమత, కవిత, విజయ్‌కుమార్, నాగ్‌నాథ్, గణపతిలు పాల్గొన్నారు.



వివరాలు తెలుపుతున్న గజ్వేల్ ఏసిపి నర్సింహులు

## హత్య కేసులో ఎనిమంది అరెస్ట్

**కొండపాక, జనవరి 9, ప్రభాతవార్త:** ఆస్తి కోసం అత్తను స్నేహితులతో కలిసి అల్లుడు హత్య చేశాడని గజ్వేల్ ఏసిపి నర్సింహులు తెలిపారు. శుక్రవారం కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గజ్వేల్ ఏసిపి నర్సంహులు, తొగుట సిఐ లతీఫ్‌తో కలిసి మాట్లాడారు. తిమ్మారెడ్డిపల్లి మధిర సార్లవాడలో ఒంటరిగా ఉంటున్న ఎలూరి రాములమ్మను చిన్న అల్లుడు అక్కన్నగారి జీవన్‌రెడ్డి ఆస్తి కోసం ఈ నెల 6వ తేదీన నలుగురు స్నేహితులతో కలిసి తునికి బొల్లారం నుంచి మధ్యాహ్నం 3 గంటలకు వచ్చి ఇంట్లో ఎవరులేని సమయంలో ఆమె గొంతుకు టవల్ చుట్టి, నోరుపై దిండుతో ఊపిరి ఆడకుండా చేసి చంపినట్లు ఆయన తెలిపారు. 6వ తేదీ అనుమానాస్పదంగా మృతి చెందిందని తెలుసుకున్న కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, తొగుట సిఐ లతీఫ్‌లు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్నట్లు చెప్పారు. గతంలోనూ ఆమెను హత్య చేయడానికి ప్రయత్నించగా అవి విఫలమైనట్లు తెలిపారు. నిందితులు అక్కన్నగారి జీవన్‌రెడ్డి, స్నేహితులు హెచ్.పాంగురంగ, గజ్జెల మహేష్, బిల్లాడి క్రిష్ణ, మహ్మద్ సలీం, కైర సత్యనారాయణ, నక్క నరేష్‌గౌడ్, కుంభ లక్ష్మణలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు వివరించారు. నిందితుల నుంచి మూడు బైకులు, ఏడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### దౌల్తాబాద్‌లో చైనా మాంజా సీజ్, కేసు నమోదు



చైనా మాంజాని స్వాధీనం చేసుకున్న ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి

**హత్నూర, జనవరి 9 ప్రభాతవార్త:** హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో మహమ్మద్ వాజీర్ చైనా మాంజా అమ్ముతున్నాడని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం వెళ్లి అతని షాప్‌ని తనిఖీ చేయగా అందులో 19 మాంజా బాబిన్‌లు నైలాన్ సింథటిక్ చైనా మాంజవి ఉండగా సీజ్‌చేసి కేసు నమోదు చేశామని ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. వ్యాపారస్తులు, ప్రజలు ఎవరూ చైనా మాంజాను అమ్మవద్దు, కొనవద్దు ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు అని ఎస్సై శ్రీధర్‌రెడ్డి కోరారు.

### మద్యం తాగి వాహనాలు నడిపిన ఏడుగురికి జరిమానా

#### -నలుగురికి 2 రోజుల జైలుశిక్ష

**గజ్వేల్ టౌన్, జనవరి 9 (ప్రభాతవార్త):** మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఏడుగురికి రూ.70వేల జరిమానాతో పాటు నలుగురికి 2 రోజుల జైలుశిక్ష విధించడం జరిగిందని ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు. గజ్వేల్‌లోని పలు ప్రాంతాలలో కొన్నిరోజుల క్రితం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా 11 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడగా వారిని శుక్రవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ముందు హాజరుపరచగా విచారణ చేసి ఏడుగురికి జరిమానా విధించడంతో పాటు నలుగురికి జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. అలాగే లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన మరో ఏడుగురికి రూ.5వేల చొప్పున రూ.35వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

### మామిడ్గిలో చెరుకు తోట దగ్ధం

**న్యాల్‌కల్, జనవరి 9, ప్రభాతవార:** మండల పరిధిలోని మామిడ్గి గ్రామంలో గ్రామానికి చెందిన రాజశేఖర్‌రెడ్డి సాగు చేసుకుంటున్న చెరుకు తోట శుక్రవారం అగ్ని ప్రమాదంలో ఆహుతయింది. చెరుకు తోటతో పాటు తోటలో అమర్చిన డ్రిప్ సమాగ్రి పూర్తిగా కాలిబూడిదయింది.

### 20 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం

**కల్హేర్, జనవరి 9, ప్రభాతవార్త:** అక్రమంగా లారీలో తరలిస్తున్న 200 క్వింటాళ్ల పిడియస్ బియ్యాన్ని పోలీసులు శుక్రవారం తెల్లావారు జామున పట్టుకున్నారు. కర్ణాటకలోని బీదర్ పట్టణం నుంచి నిజాంసాగర్ వైపు వెళుతున్న లారీ(టిఎస్ 15 యుడి 0159)ను తనిఖీ చేయగా తెలంగాణ ప్రభుత్వం అక్రమ రవాణను, అమ్మకాలను నిషేధించిన 200 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభ్యమయింది. బియ్యాన్ని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్‌కు అందచేసినట్లు పోలీసులు వివరించారు.

### గోవులను తరలిస్తున్న లారీని పట్టుకున్న పోలీసులు

**ములుగు, జనవరి 9 (ప్రభాతవార్త):** గోవులను అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఎస్ఐ రఘుపతి కథనం ప్రకారం... శుక్రవారం ఉదయం 11.30 గంటలకు ములుగు మండలం వంటిమామిడి రాజీవ్‌రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా లారీ(ఎంహెచ్34 బిజెడ్4871)ని ఆపి తనిఖీ చేస్తుండగా డ్రైవర్ లారీని వదిలి పారిపోయాడు. లారీలో చూడగా కొన్ని పశువులు ఉన్నాయని, పోలీస్‌స్టేషన్‌కు తరలించి పశువులను గోశాలకు పంపించడం జరిగిందని తెలిపారు. లారీలో ఉన్న మహారాష్ట్రకు చెందిన ముస్తఫాను విచారించగా మహారాష్ట్రలోని చందార్ పశువుల మార్కెట్ నుండి హైదరాబాద్‌కు చెందిన ఫయాజ్‌ఖురేషి సహాయంతో గోవధశాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్





ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**(మెదక్, ప్రభాతవార్త ప్రతినిది)**

గ్రామీణ యువత పల్లె నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్‌లోని ప్రధాన పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుంచి ధ్యాన్‌చంద్ చౌరస్తా వరకు ముఖ్యమంత్రి కప్(సిఎంకప్) టార్చ్ ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, డీఎస్పీ ప్రసన్నకుమార్,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి శుక్రవారం టార్చిని వెలిగించి జెండాఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ, సిఎం కప్ టార్చ్ ర్యాలీ ప్రధాన లక్ష్యం గ్రామీణ ప్రాంతాల యువతను క్రీడల వైపు ఆకర్షించి, జాతీయ,అంతర్జాతీయస్థాయిలో ప్రతిభను చాటేలా ప్రోత్సహించడమేనన్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం సిఎంఎం కప్ క్రీడా కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టామన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తెలంగాణకు సంబంధించి స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించే దిశగా ముందుకు. పోతుందని గుర్తు చేశారు. పల్లెలోని యువత, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, దీనివల్ల శారీరక దృఢత్వంతో పాటు వ్యక్తిత్వ వికాసం లభిస్తుందని తెలిపారు. అలాగే తాము ఎంచుకున్న క్రీడల్లో కష్టపడి రాణిస్తే పల్లెనుంచి ప్రపంచ స్థాయి ఛాంపియన్లుగా ఎదగొచ్చన్నారు. సిఎం కప్ ద్వారా ప్రభుత్వం యువతకు, విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి సాధన చేసి, జిల్లాలోనేకాక జాతీయ, అంతర్జాతీయ వేదికలపై కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, క్రీడాకారులు, ఎన్‌సిసి క్యాడెట్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపల్స్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

**జగదేవ్‌పూర్, జనవరి 9 (ప్రభాతవార్త):** తీగుల్ గ్రామానికి చెందిన కామల్ల రామయ్య గురువారం మృతి చెందడంతో మృతునికి ముగ్గురు కూతుర్లు ఉండగా పెద్ద కూతురు తలకొరివిపెట్టి అంత్యక్రియలు చేసింది. కుటుంబ పెద్దదిక్కు మరణించడంతో కూతుర్లు తమకు దిక్కెవరు అంటూ రోధించిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది. అంత్యక్రియల్లో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, జగదేవ్‌పూర్ మాజీ ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, నాచారం దేవాలయ మాజీ డైరెక్టర్ బుద్ద నాగరాజు, స్థానిక సర్పంచ్ కుడుదుల రజిత, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ నాయకులు దయానంద్‌రెడ్డి,పలువురు నేతలు పాల్గొన్నారు.



తండ్రికి తలకొరివి పట్టిన కూతురు

## దుర్గమ్మ సన్నిధిలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

**పాపన్నపేట, జనవరి 9, ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాభవానీమాతను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం ఆమె ఏడుపాయలకు చేరుకోగా ఆలయ అధికారులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె వనదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరిని ఆలయ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఆమెవెంట నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు, ఆలయ సిబ్బంది, పురోహితులు పార్థివశర్మ తదితరులు ఉన్నారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి




పాఠశాలను సందర్శించిన ఎంఈఓ దృశ్యం

**చిలిపిచెడ్, జనవరి 9, ప్రభాతవార్త:**

మండల విద్యాధికారి విఠల్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శుక్రవారం ఎంపిపిఎస్ బట్టుతండా పాఠశాలను సందర్శించి గ్రామస్థులతో మాట్లాడడం జరిగింది. విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరీక్షించడంతోపాటు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా అంగన్వాడీకేంద్రంలో జరిగిన అక్షరాభ్యాసంలో నూతనసర్పంచి, ఉపసర్పంచులతో కలిసి పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది నూతనంగా ఎన్నికైన గ్రామ ప్రజాప్రతినిధులను ఆత్మీయంగా సన్మానించడంతోపాటు పాఠశాల అభివృద్ధిలో గ్రామస్థులు భాగస్వామ్యం కావాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో బట్టుతండా గ్రామసర్పంచి, ఉపసర్పంచి స్థానిక పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు వేతన బకాయిలు విడుదలచేయాలి

**సదాశివపేట, జనవరి 9, ప్రభాతవార్త:**

గత రెండునెలలుగా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు వేతన బకాయిలు ఉన్నాయని, వెంటనే బకాయివేతనాలు విడుదల చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొత్తగొల్ల దశరథ్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్, డిసెంబర్ నెలల జీతాలు ఇప్పటివరకు ఇవ్వలేదని, సంక్రాంతిపండుగ వస్తుందని, జీతాలురాక కార్మికులు పండుగ పూట కూడా పస్తులు ఉండాల్సివస్తుందని, వెంటనే బకాయివేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. అలాగే కొన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ కార్మికులపై అధికారులు ప్రజాప్రతినిధుల వేధింపులు ఎక్కువయ్యాయని, తమమాట వినకపోతే తొలగిస్తామని బెదిరిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని, అకారణంగాతొలగిస్తే ఊరుకోమని, పెద్ద ఎత్తున పోరాడుతామని అన్నారు.

## నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్లాక్‌స్థాయి క్రీడోత్సవాలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సమీరా నజ్నిన్ తదితరులు

**నర్సాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:**

నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్లాక్‌స్థాయి క్రీడోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ క్రీడోత్సవాలు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. హుస్సేన్ పర్యవేక్షణలో, వైస్ ప్రిన్సిపల్ సమీరా నజ్నిన్ సహకారంతో, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో, నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్రీడోత్సవాలలో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, బ్యాడ్మింటన్ వంటి వివిధ క్రీడలు జరిగాయి. ఈ క్రీడోత్సవాల్లో విద్యార్థులు యువకులు ఉత్సాహంతోపాల్గొని తమప్రతిభను ప్రదర్శించారు. ఈసందర్భంగా కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గానికి సన్మానం

**-పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్**



పాలకవర్గానికి సన్మానం చేస్తున్న దృశ్యం

**నర్సాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:**

నర్సాపూర్‌మండలం రెడ్డిపల్లిగ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శుక్రవారం నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పాఠశాలలో ఉన్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా రెడ్డిపల్లి పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని కోరారు. అదేవిధంగా పాఠశాలలో మినరల్ వాటర్ అందించాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డిపల్లి గ్రామ సర్పంచి పద్మావతి అశోక్‌గౌడ్, కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు రామకృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్, అనురాధ, శ్వేత, రాధిక, వాణి, రాధిక, గ్రామ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## జక్కపల్లి మోడల్ స్కూల్, కళాశాలల్లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు



రంగవల్లుల పోటీల్లో ముగ్గులువేస్తున్న విద్యార్థినులు

**నర్సాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:**

నర్సాపూర్ మండల పరిధిలోని జక్కపల్లిలోగల తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు రకరకాల పోటీలను నిర్వహించారు. మోడల్ స్కూల్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ స్వాతి, ఉపాధ్యాయులు సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈసంక్రాంతి సంబరాల్లో ఇంచార్జ్ ప్రిన్సిపల్ స్వాతితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓపెన్ టు ఆల్ క్రీడాపోటీలు

**-గ్రామీణ క్రీడాకారులకు అరుదైన అవకాశం: చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి**



జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానపత్రం అందిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, జనవరి 9, ప్రభాతవార్త:**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో నేడు సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఓపెన్ టు ఆల్ కబడ్డీ, వాలీబాల్ క్రీడాపోటీలు క్రీడాభిమానుల్లో విశేష ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక క్రీడాపోటీలకు హాజరుకావాలని కోరుతూ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యకి మర్యాదపూర్వకంగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతోపాటు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తిని అలవర్చే ఉత్తమ సాధనమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అపారప్రతిభ ఉన్న అనేకమంది క్రీడాకారులకు సరైన వేదికలు లభించకపోతున్న పరిస్థితుల్లో, సిజిఆర్ ట్రస్ట్ ఇలాంటి ఓపెన్ టు ఆల్ క్రీడాపోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ క్రీడాపోటీల ద్వారా యువతకు క్రీడల పట్ల ప్రోత్సాహం, గ్రామీణ క్రీడాకారులకు వేదిక, ప్రతిభను వెలికితీసే అవకాశం, క్రీడాసంస్కృతి విస్తరణ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. కబడ్డీ, వాలీబాల్ వంటి సంప్రదాయ ప్రజాదరణపొందిన క్రీడల్లో వివిధగ్రామాలు, పట్టణాల నుంచి క్రీడాకారులు పాల్గొననుండటంతో పోటీలు ఉత్కంఠభరితంగా సాగనున్నాయని అంచనా. విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు, ట్రోఫీలు అందజేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. స్థానిక ప్రజలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ క్రీడావేడుకను విజయవంతం చేయాలని సిజిఆర్ ట్రస్ట్ నాయకులు పిలుపునిచ్చారు. గుమ్మడిదలలో క్రీడలకు కొత్త ఊపునివ్వనున్న ఈకార్యక్రమం యువతలో ఆరోగ్య కరమైన పోటీ భావనను పెంపొందిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కార్యక్రమంలో చిమ్ముల దేవేందర్‌రెడ్డి, మండల భాస్కర్ పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి

**-టిజిపిఎస్సీ చైర్మన్‌కు ఎమ్మెల్సీ అంజిరెడ్డి లేఖ**

**రామచంద్రాపురం, జనవరి 9, ప్రభాతవార్త:**

ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్‌ను విడుదలచేయాలని ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి డిమాండ్‌చేశారు. శుక్రవారం టిజిపిఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశంకు ఎమ్మెల్సీ అంజిరెడ్డి లేఖరాశారు. లేఖసారాంశం ప్రకారం... రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్‌లులేక నిరుద్యోగులు అరగోస పడుతున్నారన్నారు. అశోక్‌నగర్, ఎల్బీనగర్‌లాంటి ప్రాంతాల్లో వేలాదిమంది విద్యార్థులు కనీస వసతులు లేకపోయినా కేవలం 5రూపాయల భోజనంతో కడుపులు నింపుకుని పోటీపరీక్షల కోసం నిరంతరం శ్రమించారన్నారు. కచ్చితమైన జాబ్ మేళా లేకపోవడం విస్మయాన్నికల్గిస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్315 ప్రకారం ఏర్పడిన రాజ్యాంగబద్ధమైన సంస్థగా నియామక బాధ్యతలు కలిగిన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, సమయానుకూలంగా వ్యవహరించాల్సి అవసరం ఉందని గుర్తుచేశారు. జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించకుండా నిర్లక్ష్యంగా ఉంటే నిరుద్యోగుల తరపున బిజెపి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అంజిరెడ్డి హెచ్చరించారు.

## స్థానిక ఎలక్షన్లో పోల్ చిట్టీ పంచినవారికీ డబ్బులు చెల్లించాలి

**-ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి**

**నారాయణఖేడ్, జనవరి 9, ప్రభాతవార్త:**

నారాయణఖేడ్ నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల్లో బిఎల్ఓగా పాయింట్ పర్సన్‌గా పనిచేసిన అనేకమందికి సంబంధించిన డబ్బులు ఇవ్వకపోవడం బాధాకరం అని ఎఐటియుసి జిల్లా ఉపప్రధానకార్యదర్శి చిరంజీవి అన్నారు. బిఎల్ఓ పోల్ చిట్టీలు పంచినవారికి డబ్బులు ఇవ్వాల్సి ఉన్నా, ఎంపిడివో నిర్లక్ష్యం పూర్తిగాకనబడుతుంది. అనేకమంది పోల్ చిట్టీలు పంచి, ఎలక్షన్ డ్యూటీ కూడా చేయాల్సిన పరిస్థితి ఏర్పడ్డది. అలాంటి పరిస్థితిలో పనిచేసిన వారికి డబ్బులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. అనేక గ్రామాలలో పాయింట్‌పర్సన్‌గా విలేజ్లో పనిచేసినవారికి సంబంధించిన డబ్బులు ఇవ్వాలని, గ్రామపంచాయతీ సిబ్బందికి కూడా డబ్బులు చెల్లించేవిధంగా అధికారులు చూడాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ స్పందించకపోతే సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## రోడ్డు నిబంధనలు తప్పనిసరి

**-ఎస్సై నర్సింలు**

**చిలిపిచెడ్, జనవరి 9, ప్రభాతవార్త:**

వాహన చోదకులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్సై నర్సింలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిట్కుల్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాలు తనిఖీచేయడంతోపాటు ప్రయాణికులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఎఎస్సై రాములు, దేవ్‌సింగ్, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**గజ్వేల్, జనవరి 9, ప్రభాతవార్త:**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి రంగురంగుల ముగ్గులు వేసి, భోగిమంటలువేసి, పాలుపొంగించి, విద్యార్థులను భోగిపండ్లతో ఆశీర్వదించారు. విద్యార్థులు గాలిపటాలను ఎగరవేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కాట రాయప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మిన్‌పూర్‌లో పశువైద్య శిబిరం

**పుల్‌కల్, జనవరి 9, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మిన్‌పూర్‌లో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కీర్తి పశువులకు గర్భకోశ చికిత్సలు, సాధారణ చికిత్సలు, దూడలకు నట్టల నివారణ మందులను తాగించారు. సంగారెడ్డి క్లస్టర్ గోపాలమిత్ర సూపర్‌వైజర్ సిహెచ్ అర్జునయ్య రైతులకు లింగ నిర్ధారణ వీర్యంపై ఎద సూదుల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారరి డాక్టర్ కీర్తి, ఎల్ఎస్ఏ రాజు, గోపాలమిత్ర దప్పు మాణిక్యం, సర్పంచి రామావత్ అమున, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరెల పంపిణీ

**సిర్గాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కడపల్ గ్రామంలో శుక్రవారం మహిళలకు గ్రామ సర్పంచి మల్లగారి విమల ఇందిరమ్మ చీరెలను పంచాయతీ కార్యాలయంలో పంపిణీచేశారు. ఈసందర్భంగా సర్పంచి విమల మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తానన్నారు. ఎంపి, ఎమ్మెల్యేల సహకారంతో గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేలాచర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి గూడూరి రమేష్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**సిర్గాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కడపల్ గ్రామంలో నెలకొన్న గ్రామ పాలక వర్గం మొదటిసమావేశాన్ని నిర్వహించారు. గ్రామసర్పంచి మల్లగారి విమల అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో గ్రామంలో పారిశుధ్యం మెరుగుపర్చేందుకు మురుగుకాల్వలను నిర్మించాలని, పలుకాలనీల్లో సిసి రోడ్డు నిర్మించాలని పాలకవర్గం తీర్మానించింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్, ఉపసర్పంచి గూడూరు రమేష్, విఠల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి

**-సిఐటియు జిల్లాప్రధాన కార్యదర్శి ఎ.మల్లేశం**




సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎ.మల్లేశం తదితరులు

**వెల్దుర్తి, జనవరి 9, ప్రభాతవార్త:**

కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.మల్లేశం అన్నారు. సిఐటియు తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న జీపు జాత శుక్రవారం నర్సాపూర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా నర్సాపూర్‌లో ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాండ్ వద్ద సభ ఏర్పాటుచేసి ప్రజలను ఉద్దేశించి ఎ.మల్లేశం మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.మల్లేశం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, నాయకులు నర్సింలు, చంద్రయ్య, కవిత, బిక్షపతి, రాములు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 9, ప్రభాతవార్త:**

తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం సంగారెడ్డిశాఖ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం సంగారెడ్డిలోని టిఎన్జీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నుకున్నారు. టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు ఎండి జావీద్ అలీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయామండలాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఫొటో ఫైల్‌నేమ్ :6.పెద్దాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు

## ఆదర్శ గ్రామంగా పెద్దాపూర్ ఎంపిక

**వెల్దుర్తి, జనవరి 9, ప్రభాతవార్త:**

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రరెడ్డి, ఆదేశాలమేరకు మండలంలోని ఆదర్శ గ్రామంగా పెద్దాపూర్ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ సమక్షంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో సర్పంచి తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్‌యాదవ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు గుణపాఠం తప్పదు

**-బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్**

**గజ్వేల్, జనవరి 9, ప్రభాతవార్త:**

కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతున్నాయని బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ విమర్శించారు. శుక్రవారం బిజెపి సీనియర్ నాయకులు, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం గజ్వేల్‌కు చేసిందేమీ లేదన్నారు. గజ్వేల్ పట్టణ శివారులో ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం పూర్తిచేయడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా గజ్వేల్‌లో పైసా అభివృద్ధి పని చేయలేదని విమర్శించారు. మున్సిపాలిటీకి సైతం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని, కేంద్రప్రభుత్వం ద్వారానే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమన్నారు. త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్‌నాయకులు కప్పర ప్రసాద్‌రావు, యెల్లు రాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వెంకట్‌రెడ్డి, కాశమైన సందీప్, సురేష్, సుభాష్‌చంద్రబోస్, రాంచంద్రాచారి, మంగళపల్లి సత్యనారాయణ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగరవేయాలి

**-కాంగ్రెస్‌పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్**
**-నియోజవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**
**-జిల్లా గ్రంథాలయాల చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి**



నర్సాపూర్ మున్సిపాలిటీ వార్డు అధ్యక్షుల సన్నాహక సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**నర్సాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతికార్యకర్త సైనికుడిలా పనిచేసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని కాంగ్రెస్ పార్టీ మెదక్‌జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్‌పర్సన్ చిలుముల సుహాసినిరెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణగార్డెన్‌లో మున్సిపాలిటీ వార్డు అధ్యక్షుల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, గ్రంథాలయాలసంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డిలు పాల్గొని పార్టీ కార్యకర్తలకు నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురవేసే లక్ష్యంగా పెట్టుకొని కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి విజయం సాధించే విధంగా కృషి చేయాలన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలలో నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధిని గాలికి వదిలేశారని విమర్శించారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ గడపగడపకూ వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించి విజయం సాధించి నర్సాపూర్ మున్సిపల్‌పై కాంగ్రెస్‌జెండా ఎగరవేస్తామని అన్నారు. అలాగే పార్టీని నమ్ముకున్న ప్రతికార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందన్నారు. ఎవరైనా పార్టీవ్యతిరేక కార్యక్రమాలు చేసినట్లయితే పార్టీనుండి సస్పెండ్‌చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మండల అధ్యక్షుడు మల్లేశం, పిఎసిఎస్ మాజీచైర్మన్ రాజుయాదవ్, నాయకులు కుమ్మరి నాగేష్, రాధాకృష్ణగౌడ్, సురేష్‌నాయక్, రషీద్‌భాయ్, అల్తాఫ్, కుమ్మరి సురేష్, మల్లేష్ యాదవ్, శ్రీశైలంయాదవ్, దుర్గేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలకు వెన్నెముకగా మెట్రాలజీ

**-భౌతిక ప్రయోగశాల డైరెక్టర్ ప్రొఫెసర్ ఆచంట వేణుగోపాల్**

**పటాన్‌చెరు, జనవరి 9, ప్రభాతవార్త:**

ఒక దేశం నాణ్యమైన మౌలిక సదుపాయాలకు వెన్నెముకగా మెట్రాలజీ నిలుస్తోందని జాతీయ భౌతిక ప్రయోగశాల డైరెక్టర్ ప్రొఫెసర్ ఆచంట వేణుగోపాల్ చెప్పారు. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, భౌతికశాస్త్రవిభాగం ఆధ్వర్యంలో క్వాంటం టెక్నాలజీలకు క్వాంటం మెట్రాలజీ, మెట్రాలజీ అనే అంశంపై శుక్రవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. తొలుత, గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ బివిఆర్ టాటా వక్తను పరిచయంచేయగా, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, భౌతికశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం తదితరులు అతిథిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు హాజరై, సందేహాలను అడిగి తెలుసుకున్నారు.

## పరిశ్రమ సంసిద్ధతపై కార్యశాల

**పటాన్‌చెరు, జనవరి 9, ప్రభాతవార్త:**

గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశ్రమ సంసిద్ధత్త పేరిట శుక్రవారం ఒకరోజు కార్యశాలను నిర్వహించింది. తొలుత, కార్యశాల నిర్వాహకుడు డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీ అతిథులను స్వాగతించి, సత్కరించారు. నిర్వాహక కార్యదర్శి డాక్టర్ గటడి శ్రీకాంత్ కార్యశాల లక్ష్యాలను వివరించారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు. కార్యశాల సమన్వయకర్త డాక్టర్ బేడ దుర్గాప్రసాద్, అధ్యాపకులు తదితరులు కూడా పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**గజ్వేల్, జనవరి 9, ప్రభాతవార్త:**

గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి సహకారంతో మంజూరైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ స్థానిక సర్పంచ్ బ్యాగరి ప్రభాకర్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచి గోపాల్‌రెడ్డి, రమేష్‌గౌడ్, నిజాముద్దీన్, మాజీసర్పంచి ఆగయ్య, వార్డుసభ్యులు రజిత, మంజుల, ఎర్ర రాజు, స్రవంతి, వెంకటేష్, రాములు, మహిపాల్‌రెడ్డి, సిద్దోల్ల రాములు, కుంట కిష్టారెడ్డి, బ్యాగరి స్వామి, రాములు గౌడ్, ముత్యంగౌడ్, చాకలి శ్రీనివాస్, మంద నరేష్, యాదగిరి, బీమ రమేష్, జగన్‌గౌడ్, కరుణాకర్, కనకయ్య, నర్సింహారెడ్డి, శ్రీను, మధు, సంజీవరెడ్డి, గురుమూర్తి, కరుణాకర్‌రెడ్డి, భవాని లింగం, ఎల్లయ్య, శ్రీనివాస్, చాకలి కిష్టయ్య, యాదయ్య బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**చౌటకూరు, డిసెంబరు 9, ప్రభాతవార్త:**

కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్‌లను వెంటనే రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటియు, రైతు సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని శివంపేటలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కూలీలు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. ఈ నెల 19న సంగారెడ్డిలో నిర్వహించే ప్రదర్శనకు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బాగారెడ్డి, రైతు సంఘం నాయకులు మల్లారెడ్డి, విఠల్, నాయకులు భూషణం, సురేష్, జైపాల్‌రెడ్డి, లక్ష్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో ములుగు విద్యార్థుల ప్రతిభ




బహుమతి, ప్రశంసాపత్రం అందుకుంటున్న విద్యార్థి మణిరుత్‌రెడ్డి

**ములుగు, జనవరి 9, ప్రభాతవార్త:**

తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో శుక్రవారం సిద్దిపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలలో ములుగు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిని సొంతం చేసుకున్నారు. ఈ పోటీల్లో భాగంగా జూనియర్స్ విభాగం రాత పరీక్షలో ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి మణిరుత్‌రెడ్డి అద్భుతమైన ప్రతిభ కనబరిచి ప్రథమబహుమతి సాధించగా, సీనియర్స్ విభాగంలో హెడ్ టెడ్ ఎక్స్ టాక్స్ మౌఖిక పోటీలలో ములుగు కెజిబివి విద్యార్థిని పావని ప్రథమబహుమతి గెలుచుకుంది. కాగా విద్యార్థి మణిరుత్‌రెడ్డికి ఆంగ్ల ఉపాధ్యాయులు జ్యోతి, రెజీనాలు గైడ్‌గా వ్యవహరించగా విద్యార్థిని పావనికి ఉపాధ్యాయిని పద్మ గైడ్‌గా వ్యవహరించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను మండల విద్యాధికారి ఉదయభాస్కర్‌రెడ్డి అభినందించారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికకావడం చాలా సంతోషంగా ఉందని ఉదయభాస్కర్‌రెడ్డి అన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**-సర్పంచి మానస సురేందర్**

**కొండపాక, జనవరి 9, ప్రభాతవార్త:**

వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలని సర్పంచి బూర్గుల మానస సురేందర్ కోరారు. శుక్రవారం వెలికట్టలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఉపసర్పంచి అమ్ముల పర్షరాములుతోకలిసి నిర్వహించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు బాబు, ఎఎన్ఎం నాగమణి, ఆశావర్కర్ కళావతి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్‌డిఐజిఐ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

**సిద్దిపేట రూరల్, జనవరి 9, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని నర్సాపూర్ ఎక్స్ రోడ్డులోని ఎస్ఆర్ డిఐజిఐ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ పి.సుదర్శన్ భోగిమంటలతో సంబరాలను ప్రారంభించారు. భోగిమంటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో హరిదాసులు, సోదెమ్మల వేషధారణలతో చిన్నారులపై భోగిపళ్లు పోయడం లాంటి కార్యక్రమాలు అంబరాన్నంటాయి. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

## రోడ్డుభద్రత నియమాలు పాటించాలి

**సదాశివపేట, జనవరి 9, ప్రభాతవార్త:**

ద్విచక్ర వాహనదారులు కానీ పెద్దవాహనాలు నడిపేవారు కానీ భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని సంగారెడ్డి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గౌతమ్‌రాజ్ అన్నారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా సదాశివపేటలోని శంభు లింగేశ్వర ఆలయ సమీపంలో వాహనాలను తనిఖీచేస్తూ నడిపేవారికి తగు సూచనలు చేశారు. కొందరికి నామమాత్రంగా అపరాధ రుసుము విధించారు. వీరి వెంట హోంగార్డ్ బాలరాజ్ ఉన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన

**సదాశివపేట, జనవరి 9, ప్రభాతవార్త:**

సదాశివపేట మండలంలోని ఆరూర్ శివారులోగల నయార శ్రీసత్య ఫిల్లింగ్‌స్టేషన్‌లో అగ్నిమాపక స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదంపై అవగాహన నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సిబ్బందికి అగ్నిప్రమాదం జరిగినప్పుడు తగుజాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిప్రమాదం తొలగించడానికి సరిపడ్డ పరికరాలు ఫిల్లింగ్ స్టేషన్లో తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది మునాఫ్, రవీందర్, శ్రీశైలం, నాగరాజు, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

## విద్యార్థులు బయటకు వెళ్లకుండా చూడాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**చిన్నకోడూరు, జనవరి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అనంత సాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి శుక్రవారం పరిశీలించారు. అన్నం, చిక్కుడు కాయ, సాంబారు, గుడ్డు వంటలను పరిశీలించారు. కామన్ డైట్ పాటించాలని, విద్యార్థుల హాజరు ప్రకారం వంట సరుకులు కొలత ప్రకారం అందించి రుచికరంగా వంటా చేసేలా చర్యలు తీసుకోవాలని హెచ్‌ఎం, ఫుడ్ చెకింగ్ టీచర్‌ను ఆదేశించారు.పాఠశాల సమయంలో విద్యార్థులు బయటకు వెళ్లకుండా చూసుకోవాలని ఆదేశించారు. నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగిస్తూ రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. మెనూ ప్రకారం ఆహారం,శ్రద్ధగా విద్య బోధన చేయాలని సూచించారు.

## శ్రీ సింగరాల మల్లన్న జాతరకు ఏర్పాట్లు పూర్తి


మాట్లాడుతున్న సర్పంచ్ బక్క కనకయ్య

**తొగుట, జనవరి 9, ప్రభాతవార్త :** మండలపరిధిలోని జప్తిలింగారెడ్డిపల్లి గ్రామంలోని శ్రీసింగరాల మల్లన్న జాతర ఏర్పాట్లను శుక్రవారం సర్పంచ్ బక్క కనకయ్య, బిఆర్‌ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు చిలివేరి మల్లా రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11న సింగరాల మల్లన్నజాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని చెప్పారు. గ్రామస్తులు స్వామివారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకోవాలన్నారు. ఆలయం వెనకాల ఈశాన్యం భాగంలో స్వామి వారి ఊట బావి ఉందని ఆ బావినీరు తాగిన వారికి అష్టఐశ్వర్యాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భూపాల్‌రెడ్డి, యాదిరెడ్డి, సత్యనారాయణ, ఎల్లారెడ్డి, నర్సింహ్మారెడ్డి, తిరుమల్, అంజనేయులు, స్వామిగౌడ్, వినయ్,మహేష్, నర్సింలు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గ సభ్యులకు సన్మానం


పాలకవర్గ సభ్యులకు సన్మానిస్తున్న దృశ్యం

**ధూళిమిట్ట, జనవరి 9, ప్రభాతవార్త :** మండలంలోని బైరాన్‌పల్లి గ్రామ నూతన పాలకవర్గాన్ని శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు మండల విద్యాశాఖ అధికారి మీనాం జనేయులు అధ్యక్షతన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బర్మ రాజమల్లయ్యకు పాఠశాలలో కావాల్సిన వసతులను ఏర్పాటు చేయాలని కోరారు. సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానని, పాఠశాలకు కావలసిన అవసరాలు త్వరలో తీరుస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిద్దులు, వార్డు సభ్యులు ఉపాధ్యాయ బృందం అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఎఎంసి డైరెక్టర్‌కు సన్మానం


హరినాథ్ దంపతులకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న అంజయ్యస్వామి

**గజ్వేల్ టౌన్, జనవరి 9 (ప్రభాతవార్త):** శ్రీగౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వరస్వామి వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను శుక్రవారం గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల హరినాథ్ దంపతులకు ఆధ్యాత్మిక వేత్త, వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా అంజయ్యస్వామి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ గౌరి రేణుకా బసవలింగేశ్వరస్వామి ఆలయ 29వ వార్షికోత్సవం, అన్న పూర్ణ అన్నసత్రం 30వ వార్షికోత్సవం వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కళ్యాణం, వాసవి మాతకు కుంకుమార్చన, రుద్రయాగం, వివిధ ప్రత్యేకపూజలు ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమాలకు హాజరుకావాలని హరినాథ్ దంపతులకు ఆహ్వానం పలికినట్లు తెలిపారు.

## జగదేవ్‌పూర్ ఎంపిడివోగా వేణుగోపాల్‌రెడ్డి

**జగదేవ్‌పూర్, జనవరి 9 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపిడివోగా పి.వేణుగోపాల్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జగదేవ్‌పూర్ ఎంపిడివోగా పనిచేసిన శ్రీనివాస్‌వర్మ నూతన ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డికి బాధ్యతలను అప్పగించారు. నూతన ఎంపిడివోకు కార్యాలయ సిబ్బంది శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఖాజా మొయినొద్దీన్, కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్‌లు శైలజ, యాదయ్య, పంచాయతీ కార్యదర్శులు రాంరెడ్డి, విక్రమ్, రాజగోపాల్, రేఖ, మమత, ఈజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

# సిద్దిపేట జిల్లాను రద్దుచేస్తే ఊరుకోం

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
40 ఏళ్ల సిద్దిపేట ప్రజల జిల్లా ఏర్పాటు కలను కెసిఆర్ నిజం చేసి చూపించారని...నేడు సిఎం రేవంత్‌రెడ్డి జిల్లాలు ఎక్కువయ్యాయని సాకుచూపి సిద్దిపేట జిల్లాను రద్దుచేసి మళ్లీ సంగారెడ్డిలో కలపాలని కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు పత్రి శ్రీనివాస్, నాయకులు హనుమంత్ రావు అనుచరులతోకలిసి శుక్రవారం ఆపార్టీకి రాజీనామా చేసి బిఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. జిల్లా రద్దయితే కలెక్టరేట్, మెడికల్ కాలేజీ, జిల్లా ఆసుపత్రి, మిగతా ప్రభుత్వ జిల్లాకార్యాలయాలు పోతాయని, దీంతో సిద్దిపేట అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డికి నా మీద కోపం ఉంటే నా మీద చూపించాలి కానీ సిద్దిపేట జిల్లాను రద్దు చేస్తానంటే ఉరుకోమని హెచ్చరించారు. సిఎం రేవంత్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా సిద్దిపేట అస్తిత్వాన్ని కాపాడుకుంటాం..అవసరమైతే మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తులం బంగారం, అక్క చెల్లెళ్లకు నెలకు రూ.2500, రూ.4 వేల పెన్షన్ ఏమైందని ప్రశ్నించారు.కెసిఆర్ పాలనలో ఎరువుల కొరత లేదని సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో ఎరువుల కొరత పట్టిపీడిస్తుందన్నారు. సిద్దిపేట జిల్లా రిజర్వాయర్ల కిల్లాగా దేవాలయాల కీర్తి గడించిందన్నారు. సిద్దిపేట అభివృద్ధికే నా శక్తినంతా దారపోశానని... రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌ను గెలిపించుకుందామన్నారు. రేవంత్‌రెడ్డితో ఇంకా కొట్లాడుదాం విడిచి పెట్టేదే లేదని కెసిఆర్ మళ్లీ సిఎం అయ్యేదాక తెలంగాణ బాగుపడేదాకా కొట్లాడుదామన్నారు.కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, పార్టీ ప్రతినిధులు రాధాకృష్ణశర్మ, రాజనర్సు, సాయిరాం, మేర సత్తయ్య, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.


బిఆర్‌ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరీష్‌రావు



జగదేవ్‌పూర్‌లో క్రీడా జ్యోతితో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## సిఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ

**జగదేవ్‌పూర్, జనవరి 9 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో శుక్రవారం సిఎం కప్ క్రీడా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఖాజామొయినొద్దీన్, ఏఎస్ఐ రమణారెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎలియాస్‌రావు క్రీడాకారులతో కలిసి గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువతలో క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు సిఎంకప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసకాకుండా శారీరక, మానసిక దృఢత్వాన్ని కలిగించేందుకు క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో కొత్త క్రీడా విధానాన్ని తీసుకువచ్చారని, దీనిద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు భవిష్యత్తులో ఒలంపిక్స్ పతకాలు సాధించే దిశగా నూతన క్రీడా విధానం ఉందన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషిచేసి ప్రజల మన్ననలు పొందాలి

### మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు


సర్పంచలను సన్మానించిన హరీష్‌రావు

**కొండపాక, జనవరి 9, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి పాటుపడుతూ ఓటు వేసి గెలిపించిన ప్రజల మన్ననలు పొందాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు, ఉప సర్పంచులకు సూచించారు. శుక్రవారం కుకునూరుపల్లి మండల పరిధిలో బిఆర్‌ఎస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచులు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అకుల భద్రప్ప, రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ అధ్వర్యంలో ఆయనను సిద్దిపేటక్యాంపు కార్యాలయంలో కలిసి బోకెలను అందించారు. ఈ సందర్భంగా ఆయన గజ్వేల్ నియోజకర్గం ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ కుకునూరుపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసినందుకు అయనకు కృతజ్ఞతతో మండలంలో 14 గ్రామాలకుగాను 12 గ్రామాల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థులు గెలుపొందడం సంతోషంగా ఉందంటు, సర్పంచులకు అయన శుభాకాంక్షలు తెలిపారు. ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కొల సద్గుణ, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ అమరేందర్, బచ్చలి మమిపాల్, సున్నం సుదర్శన్, మధు మోహన్, సంపత్‌యాదవ్, రమేష్‌గౌడ్, కర్ణాకర్, కనకవ్వ ఐలయ్య, రేణుకభగవాన్, రాధికశ్రీనివాస్, మాజీ సర్పంచులు కొల శ్రీనివాస్, రెడబోయిన కనకయ్య, కొల రవీందర్, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

**హరీష్‌రావుకు అహ్వాన పత్రిక అందజేత...**

**కొండపాక, జనవరి 9, ప్రభాతవార్త :** దుద్దెడ శంభు దేవాలయం క్యాలెండర్‌ను మాజీ మంత్రి హరీష్‌రావు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో అవిష్కరించారు.అదేవిధంగా శంభు దేవాలయం ట్రస్ట్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, కార్యదర్శి పెద్దకుంల శ్రీనివాస్, నూనె కుమార్, రాంమోహన్ కలిసి అయనను ఈ నెల 15న జరిగే శివపార్వతుల కళ్యాణానికి రావాలని అహనిస్తు, అహ్వాన పత్రికను అందించారు. స్పందించిన ఆయన కళ్యాణానికి వస్తానన్నారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 13,14, 15 తేదిలల్లో శంభు దేవాలయం ఉత్సవాలు ఘనం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దోమల ఎల్లం, భాస్కర్, రమేష్, చందర్, ఎండి మగ్దుమ్ పాల్గొన్నారు.


ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందిస్తున్న కలెక్టర్

## తారా విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 9,ప్రభాతవార్త:** తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంగారెడ్డికి చెందిన విద్యార్థులు నాలుగు రోజులపాటు నిర్వహించిన తంజావూరు పెయింటింగ్ సర్టిఫికెట్ కోర్సులో కనబరిచిన ప్రతిభ అభినందనీయమని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో కలెక్టర్ ప్రావీణ్యను తారా కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇలాంటి కళా నైపుణ్య శిక్షణా కోర్సులు విద్యార్థుల్లో మానసిక స్థిరత్వం, సృజనాత్మకతను పెంపొందించడం తోపాటు, భవిష్యత్తులో ఆర్థికస్వావలంభనకు దోహదపడతాయన్నారు. తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, సోలాపూర్‌కు చెందిన స్వచ్ఛందసంస్థ జ్ఞాన ప్రబోధిని, మల్లికార్జున హైస్కూల్, రాకంబాయి హత్తురే జూనియర్ కళాశాల, సోలాపూర్ సంయుక్త సహకారంతో 25గంటల తంజావూరు పెయింటింగ్ సర్టిఫికెట్ కోర్సు నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. ఈ కోర్సులో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని నైపుణ్యాలు సాధించడాన్ని కలెక్టర్, ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల ,జగదీశ్వర్, అర్థశాస్త్ర విభాగ అధ్యాపకులు జ్ఞాన ప్రబోధిని, సంస్థకు చెందిన మురళి, రిసోర్స్ పర్సన్ మల్లికార్జున బిరాజ్‌దార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు

## ప్రజాప్రతినిధులు ముందుండాలి : ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 9, ప్రభాతవార్త:** ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని 15వ వార్డులో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహకారంతో, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మివిఠల్ సొంత నిధులతో చేపట్టిన 3 బోర్లు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్లు, రవాణా సౌకర్యం మెరుగుపర్చేందుకు సీసీరోడ్లు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సొంత నిధులతో వార్డులో అభివృద్ధి పనులు చేపట్టడంపై మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి విఠల్‌ను ఎమ్మెల్యే అభినందించారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజల మౌలిక సదుపాయాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వార్డులోని పలు సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి పూర్తి మద్దతు సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్.వెంకటేశ్వర్లు, ఎస్‌కె రషీద్, జీవీ శ్రీనివాస్, ఎర్నా కృష్ణయ్య, వడ్డేపల్లి శ్రవణ్‌కుమార్, కొత్తపల్లి నాని, జలందర్, గొల్ల బాలరాజ్, పవన్, మామిడి చంద్రమల్లి తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

## విద్యాభివృద్ధికి ఉపాధ్యాయ సంఘాలు సహకరించాలి

### డిఇవో కోనేటి రవీందర్

**కొమురవెల్లి, జనవరి 9, ప్రభాతవార్త :** టిఎస్ యుటిఎఫ్ జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మండల విద్యాధికారి కోనేటి రవీందర్ మండల పరిధిలోని మర్రిముచ్చాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయ సంఘాలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి, జిల్లా కార్యదర్శి గ్యార ప్రవీణ్‌కుమార్, మండల అధ్యక్షుడు బిక్షపతి, ప్రతినిధులు శివుడు, చింతల కనకయ్య, విజయలక్ష్మీ, భూపతిరెడ్డి, కిష్టయ్య, లత పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం

**సిద్దిపేట అర్బన్, జనవరి 9, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని భారత్ నగర్ శ్రీవాణి స్కూల్‌లో శుక్రవారం స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు చక్కటి విద్యబోధన చేశారు. డిఈవోగా ఎస్.మణికర్ణిక, కరెస్పాండెంట్‌గా ఏ.అక్షిత, ప్రిన్సిపల్‌గా అభిలాష్, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.సత్యం, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సిద్దిపేట అర్బన్, జనవరి 9, ప్రభాతవార్త :** పేద కుటుంబానికి వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ నాయకుల సహకారంతో తక్షణ సహాయం కింద మాజీ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ ఆధ్వర్యంలో రూ.103000 ఆర్థిక సహాయాన్ని శుక్రవారం సిద్దిపేట పట్టణంలో అందజేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్స్ ప్రతినిధులు గార్లపాటి శ్రీనివాస్, గంప శ్రీనివాస్, రేణికుంట శ్రీనివాస్, హరిధర్, రమేష్, సముద్రాల కృష్ణమూర్తి, చామర్తి శ్రీనివాస్, గంప కృష్ణమూర్తి, రాజేంద్రప్రసాద్, శారద, కూర శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రాగి వనజ, రామాయంపేట ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేరళ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**హుస్నాబాద్ టౌన్, జనవరి 9, ప్రభాతవార్త :** పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్, ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియ జేసేందుకే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంక్రాంతి పర్వదినాలలో భాగంగా సూర్యుడు జనవరి మాసంలో మకర రాశిలోకి ప్రవేశించడం జరుగుతుందని, ఈసమయంలో రైతులకు పంటలు బాగా పండుతాయని, సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకుంటారన్నారు. పిల్లలందరితో వరి నాట్లు వేయించడం, నాగులితో దున్నిపించడం, వడ్లు దంచడం, వడ్లు తూర్పుపట్టటం, పాలు పొంగించడం, పిండి వంటకాలు, భోగి మంటలు ఏర్పాట్లుచేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లే శైలేందర్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**సర్ సివి రామన్ పాఠశాలలో...**

పట్టణంలోని సర్ సి.విరామన్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా నిర్వహించుకు న్నారు. విద్యార్థులు పాఠశాలలో అందమైన రంగవల్లులు వేసి ఆటపాట లతో, హరిదాస కీర్తనలతో, భోగిమంటలు వేసి సంక్రాంతి పండుగను కమనీయంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణరెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ప్రగతి సెంట్రల్ స్కూల్‌లో...**

**గజ్వేల్ టౌన్, జనవరి 9 (ప్రభాతవార్త):** పట్టణంలోని ప్రగతి సెంట్రల్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ అంబదాస్ మాట్లాడుతూ మన భారతీయ సాంప్రదాయాల్లో ఎంతో ప్రత్యేకమైన పండుగ సంక్రాంతి పండుగ అన్నారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పద్మ జ్యోతి, ప్రిన్సిపాల్ రహమాత్, నర్సింలు, లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం

### డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజుయాదవ్

**చిన్నకోడూరు, జనవరి 9, ప్రభాతవార్త :** కాంగ్రెస్ సర్కార్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మెట్టుపల్లి గ్రామానికి చెందిన ఉసికె సుగుణ, అల్లీపూర్ గ్రామానికి చెందిన కత్తి భారతవ్వలకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదన్నారు. కాంగ్రెస్ సర్కారు అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన సాగిస్తుందన్నారు.కార్యక్రమంలో నాయకులు కొరిమి రాజు, మీసం రాజు, కల్లూరి నర్సింలు, బర్లా స్వామి, రెడ్డి మహేందర్‌రెడ్డి, ఒగ్గు కిషన్, బబ్బురు కనకయ్య(ఏసు) మహేష్, స్వామి, రాజు, సాయి, ఉడుత ఎల్లయ్య, మీసం మహేందర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## రఘురాంను అభినందించిన అంబదాస్

**గజ్వేల్ టౌన్, జనవరి 9 (ప్రభాతవార్త):** చిన్నతనంలోనే కరాటే పోటీలో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన రఘురాంను శుక్రవారం ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ అంబదాస్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘురాం 30 నిమిషాల్లో 600 కిక్ కొట్టి బంగారు పతకం, ప్రశంసా పత్రం అందుకోవడంతోపాటు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రహమాత్, నర్సింలు,లక్ష్మణ్, రఘురాం తండ్రి రామరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**కొమురవెల్లి, జనవరి 9, ప్రభాతవార్త :** బ్యాంకుల ద్వారా అందిస్తున్న సబ్సిడీ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ టి.సంతోష్ మహిళా గ్రూపు సభ్యులకు సూచించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఆర్థిక సాక్షరత అవగాహన ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా అందిస్తున్న సబ్సిడీ పథకాలు, పంట, విద్యా, గృహ రుణాలు తదితర అంశాలతోపాటు వడ్డీ సబ్సిడి, శిబిల్ సంబంధిత సమస్యలు రుణాలు సకాలంలో చెల్లింపు ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**కొమురవెల్లి, జనవరి 9, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో శుక్రవారం పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనసంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు అడేపు శ్రీనివాస్, లింగమూర్తి, ఎనుగుల లక్ష్మీనారాయణ, కొంక రవి, కటకం అమరేందర్, మహేష్, కుమార్, గోనె భాస్కర్, పెంట వాసు, నరసింహులు, తుమ్మ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# ప్రజల ఆరోగ్యానికే మొదటి ప్రాధాన్యం

### రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్, జనవరి 9, ప్రభాతవార్త**
ప్రజల ఆరోగ్యానికే మొదటి ప్రాధాన్యత ఇస్తానని రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో సురభి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంప్‌లో వివిధ విభాగాలను పరిశీలించి ఎంత మందికి పరీక్షలు చేశారు? వారికి అవసరమైన చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం 21 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కోహెడలో ఆర్వీఎం హాస్పిటల్, అక్కన్నపేటలో సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ, హుస్నాబాద్‌లో సురభి మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్‌లు నిర్వహించామన్నారు. ఇక నుండి మండలాల వారిగా ఉన్న సబ్ సెంటర్లలో హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేస్తామని, సంక్రాతి తర్వాత 30 మెడికల్ క్యాంప్‌లు జరుగుతాయన్నారు. ప్రభుత్వం పక్షాన 7 మండలాలకు ఏడు మెడికల్ కాలేజీలలు దత్తత తీసుకుని మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, డీఎంహెచ్ఓ ధనరాజ్, సురభి మెడికల్ డీన్ రఫీ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, ఆర్డీవో రాంమూర్తితో పాటు ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

**ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందజేత...**

పట్టణంలోని మార్కెట్ యార్డులో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల ఫైనల్ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు వేసి ముగ్గులను పరిశీలించి అభినదించి పోటీలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ముగ్గుల పోటీలు, హెల్త్ క్యాంప్‌లో ప్లాస్టిక్ ప్లేట్స్ వాడినందుకు మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డికి, వైస్ చైర్మన్ బంక చందుకి రూ. 5 వేలు, మున్సిపల్ కమిషనర్‌కి వెయ్యి రూపాయల ఫైన్ విధించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. నియోజకవర్గంలో స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశామని దానిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు.ప్లాస్టిక్ రహిత నియోజకవర్గం కోసం కృషి చేస్తున్నామని, ప్లాస్టిక్ వాడితే కాన్సర్ సంబంధిత వ్యాధులు వస్తాయన్నారు.


మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన సిపి రష్మీ పెరుమాళ్

**మంత్రిని కలిసిన పోలీస్ కమిషనర్...**

సిద్దిపేట పోలీస్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రష్మీ పెరుమాళ్ శుక్రవారం రోజున పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. నూతనంగా వచ్చిన పోలీస్ కమిషనర్‌కు జిల్లాలోని శాంతి భద్రతలను పరిరక్షించాలని ఆయన సూచించారు.

వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

I, POCHAMPALLY LAXMAIAH (old Name), R/o. H.No.2-93, Chintamadaka Village, Siddipet (Rural) Mandal, Siddipet District, Pincode : 502107, Telangana State, India, have changed my (New Name) to POCHAMPALLY LAXMAN. Here after my (New Name) is known as POCHAMPALLY LAXMAN. In all correspondence. Video Affidavit dated: 08/01/2026.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



నారాయణఖేడ్‌లో నిరసన తెలుపుతున్న దృశ్యం



కందిలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు



వాసర్‌లో నిరసన తెలుపుతున్న దృశ్యం

**నారాయణఖేడ్‌లో...**

**నారాయణఖేడ్, జనవరి 9, ప్రభాతవార్త:**
సీనియర్ ఉపాధ్యాయులను ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) నుండి మినహాయించాలని, ప్రభుత్వ విద్యకు నష్టం కలిగించే జాతీయ విద్యావిధానం (ఎన్ఈపి) రద్దుచేయాలని, పాఠశాలల మూసివేత, విలీనాలను ఆపాలని తదితర డిమాండ్లతో అఖిలభారత ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ (ఎఐ జాక్టో) పిలుపు మేరకు ఈరోజు జిల్లాలోని పలుపాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసనలు తెలియజేశారు. ఫిబ్రవరి 5న ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో ఢిల్లీ వెళ్ళి మార్చ్ టు పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిజాంపేట మండలం అధ్యక్షులు తాడికొండ విజయ్‌కుమార్, జిల్లాఉపాధ్యక్షులు నారాయణ, ఆర్థికకార్యదర్శి గైని విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పండరి, విటల్‌నాయక్, మూడ్ రవీందర్ రాపర్తి, జిల్లా కార్యదర్శి నేనావత్ వెంకట్, మాల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

**కందిలో...**

**కంది, జనవరి 9, ప్రభాతవార్త:**
కేంద్రప్రభుత్వం విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాన్ని ఉపసంహరించుకోవాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ అన్నారు. మండల పరిధిలోని చేర్యాల జడ్పిహెచ్ఎస్‌లో ఉపాధ్యాయుల మూడుదశల పోరాటానికి మద్దతు పలుకుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు.

**వాసర్‌లో...**

**సిర్గాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వాసర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తంచేశారు. ఉపాధ్యాయులకు సంబంధించి 5 ప్రధాన డిమాండ్లతో ఉపాధ్యాయసంఘాల పోరాట కమిటీకి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ నెల 10న పిఎం, రాష్ట్రపతి కార్యాలయాలకు కొరియర్ ద్వారా తమ డిమాండ్లను పంపిస్తున్నామన్నారు. ఫిబ్రవరి 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

## చీఫ్ మినిస్టర్ కప్ ర్యాలీ

**సిర్గాపూర్‌లో...**




చీఫ్ మినిస్టర్ కప్ ర్యాలీని ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌రావు

**సిర్గాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో శుక్రవారం చీఫ్ మినిస్టర్ కప్ టార్చ్ ర్యాలీని గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రరావు పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్‌రావు పాటిల్ మాట్లాడుతూ యువత క్రీడల్లో పాలుపొంచుకుంటే పలు ప్రయోజనాలు అందుకోగలుగుతారన్నారు. ర్యాలీలో గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రాధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎంపిఓ బ్రహ్మయ్య, సూపరింటెండెంట్ శ్రీనివాస్, పిడి సంతోష్, గ్రామ యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**చౌటకూరులో...**




చౌటకూరులో సిఎం కప్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**చౌటకూరు, జనవరి 9, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులో శుక్రవారం సిఎం కప్ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్న సిఎం కప్ క్రీడోత్సవాల ఆవశ్యతను ర్యాలీలో తెలియచేశారు. 17వ తేదీ నుంచి 22వ తారీఖు వరకు గ్రామస్థాయిలో, 28 నుంచి మండలస్థాయిలో, ఫిబ్రవరి 3నుంచి తాలుకాస్థాయిలో, 10వ తేదీ నుంచి జిల్లాస్థాయిలో క్రీడోత్సవాలు కొనసాగుతాయని ఎంపిడిఓ కె.శంకర్ పేర్కొన్నారు. క్రీడాకారులు క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నామాల కిష్టయ్య, ఎంపిఓ సువర్ణ, ఎంఈఓ అనురాధ, పంచాయతీ కార్యదర్శి సందీప్‌గౌడ్, పిఈటీ అరుణ, పిఆర్‌టియుటిఎఫ్ మండల అధ్యక్షులు సి.మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు భాస్కర్, మల్లేశం, రాజు, ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

**న్యాల్‌కల్‌లో...**




న్యాల్‌కల్‌లో సిఎం కప్ టార్చ్ ర్యాలీ దృశ్యం

**న్యాల్‌కల్, జనవరి 9, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో శుక్రవారం ముఖ్యమంత్రి కప్ టార్చ్ ర్యాలీని నిర్వహించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ గ్రామంలోని పురవీధుల గుండా కొనసాగింది. ర్యాలీలో పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గం పాఠశాలలో సంక్రాంతి వేడుకలు



అల్లాదుర్గం పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

**అల్లాదుర్గం, జనవరి 9, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని జిపిఎస్, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలల్లో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతివేడుకలను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు అందమైన రంగురంగుల ముగ్గులు వేసి ఆకర్షణగా తీర్చిదిద్దారు. ముగ్గులపోటీల్లో ప్రతిభచాటిన విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.నాగరాజు, బేబీ, ప్రశాంతి, జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎన్ స్వప్న, ఉపాధ్యాయులు కె.సత్యనారాయణ, సిహెచ్ స్వప్న, మమత, మీరాబాయి, ప్రదీప్‌రెడ్డి, సురేఖ, శ్రీనివాస్, మహేష్, ఉమారాణి, ఈశ్వర్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరవాగు వంతెన ప్రమాదాలకు నిలయం



ప్రమాదకరంగా ఉన్న ఊరవాగు వంతెన దృశ్యం

**సిర్గాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వాసర్ గ్రామ శివారులోని ఊరవాగు వంతెన వద్ద రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు కోతకు గురికావడంతో గత రెండు నెలలుగా అటుగా ప్రయాణించే వారు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి దుస్థితి దాపురించింది. సింగిల్ రోడ్డు కావడంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు ఇబ్బందులకు గురవుతున్నామని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటుగా ప్రమాదసూచికలు ఉన్నా, రాత్రివేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయని, సంబంధిత ఆర్అండ్‌బి అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అభివృద్ధి పనులను సమీక్షించిన కార్పొరేటర్

**రామచంద్రాపురం, జనవరి 9, ప్రభాతవార్త:**
భారతీనగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో శుక్రవారం కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శరెడ్డి ఉపకమిషనర్ ప్రదీప్‌కుమార్, ఇంజినీరింగ్ విభాగం డిఈ వెంకటరమణ, ఎఈ సునీల్‌లతో కలిసి అభివృద్ధి పనులను సమీక్షించారు. టెండర్ పనులు పూర్తయిన 2 కోట్ల అభివృద్ధి పనులను (ఎల్ఐజి కాలనీ, మాక్ సొసైటీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు, కాలనీలో సి పార్క్, మాక్ సొసైటీ, బిడిఎల్ పార్క్‌లలో అభివృద్ధి పనులు, ఎల్ఐజి, ఎంఐజి కాలనీలలో సిసిరోడ్లు, అన్నమయ్య ఎన్‌క్లేవ్‌లో సెంట్రల్ మీడియన్ పనులు) వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధిపనులను కాంట్రాక్టర్లను సమన్వయంచేసుకుని నిర్ణీత సమయంలో నాణ్యతగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## నల్లపోచమ్మ ఆలయ ఆదాయం రూ.5.45లక్షలు



శ్రీనల్లపోచమ్మ ఆలయహుండీ లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యం

**కౌడిపల్లి, జనవరి 9, ప్రభాతవార్త:**
తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీనల్లపోచమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.5.45లక్షలు వచ్చినట్లు ఆలయ ఇంచార్జి ఈవో రంగారావు తెలిపారు. శుక్రవారం ఉదయం కూచన్‌పల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ఈవో వి.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేయగా శ్రీనల్లపోచమ్మ ఆలయ ఈవో రంగారావు ఆధ్వర్యంలో ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. గడిచిన నాల్గు నెలల 25 రోజులకుగాను హుండీ ఆదాయం రూ. 5,45,476=00 లు వచ్చాయి. ఈసందర్భంగా ఈవో రంగరావు మాట్లాడుతూ హుండీ ద్వారా వచ్చిన ఆదాయం అమ్మవారి బ్యాంక్ ఖాతాలో జమచేసి ఆలయం వద్ద పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగించబడుతుందని ఆయన తెలిపారు. ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులకుగాను దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించి తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో ఈయనతోపాటు గ్రామసర్పంచి ధనలక్ష్మిశేఖర్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శివప్ప, రాజేశ్, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రం

**-సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.మల్లేశం**



టేక్మాల్ జీపు జాతలో మాట్లాడుతున్న దృశ్యం

**టేక్మాల్, జనవరి 9, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.మల్లేశం అన్నారు. శుక్రవారం టేక్మాల్‌లో జీపు జాత వద్ద ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందికరంగా తీసుకువచ్చిన నాలుగుచట్టాలను రద్దుచేయడంకోసం ప్రజలందరూ కలిసికట్టుగా ఉద్యమం చేయడానికి రావాలని సిఐటియు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయకార్మికసంఘం జిల్లా అధ్యక్షులు మల్లేశం, సిఐటియు నాయకులు బస్వరాజ్, నర్సమ్మ, పెంటయ్య, లక్ష్మణ్, సత్యమ్మలున్నారు.

## మహాపడిపూజలో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్

**నారాయణఖేడ్, జనవరి 9, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీరామాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వాముల మహాపడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. శబరి మల యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా అయ్యప్ప స్వాములందరూ రామాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈపూజలో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నగేష్, ర్యాలమడుగు సంగారెడ్డి, పోచయ్య, మధుసూదన్‌రెడ్డి వీరేందర్‌రెడ్డి, తుకారాం, హన్మండ్లు, కోఆప్షన్ మెంబర్ అంభదాస్, నర్సింలుతోపాటు మాజీ ఎంపిటిసి అర్యనాయక్, చాప్ట మాజీసర్పంచి సంగప్ప, పలువురు స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన కార్పొరేటర్

**రామచంద్రాపురం, జనవరి 9, ప్రభాతవార్త:**
అనారోగ్యంతో అవస్థలు పడుతున్న పేదలకు కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైనవైద్యం అందుకునేందుకు శుక్రవారం భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శరెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. పటాన్‌చెరు నియోజకవర్గం కిష్టారెడ్డిపేటకు చెందిన జొన్నాడ యాదయ్యకు 57వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును కార్పొరేటర్ అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, శివలు పాల్గొన్నారు.

## టిఎఫ్‌టి లైసెన్స్ మంజూరు చేయాలి

**-ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌కు సర్పంచి వినతి**



డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న సర్పంచి జైపాల్‌నాయక్

**చౌటకూరు, జనవరి 9, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడెం గ్రామానికి టిఎఫ్‌టి లైసెన్సును మంజూరుచేయాలని గిరిజనసంక్షేమ సంఘం ఉమ్మడిమెదక్ జిల్లా అధ్యక్షులు, బొమ్మారెడ్డిగూడెం సర్పంచి జైపాల్‌నాయక్ కోరారు. శుక్రవారం సంగారెడ్డిలోని ఎక్సైజ్ కమిషనర్ హరికిషన్‌కు వినతిపత్రం అందచేశారు.

## మండలంలో ప్రారంభమైన నీటివనరుల గణన



న్యాల్‌కల్‌లో నీటివనరుల గణన నిర్వహిస్తున్న అధికారులు

**న్యాల్‌కల్, జనవరి 9, ప్రభాతవార్త:**
మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకుఉ 7వ చిన్న తరహా నీటి వనరుల గణనను ప్రారంభించారు. ప్రతి 5 సంవత్సరాలకు ఒక మారు చిన్న తరహా నీటి వనరుల గణనను నిర్వహిస్తూ ఉంటారు. ఇందులో భాగంగా అధికారులు గ్రామాల్లోని బోర్, బావి యజమానులను బోరు/బావి ఏర్పాటు చేసుకునేందుకు అయిన ఖర్చు, మోటారు వివరాలు, ఎన్ని ఎకరాలకు సాగు నీరు అందిస్తున్న వివరాలను అధికారులు సేకరించారు. గణకులుగా ఏఈఓలు, పంచాయితీ కార్యదర్శులు, జిపిఓలు బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమానికి సూపర్‌వైజర్‌గా శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరిస్తున్నట్లు తహసీల్దార్ ప్రభులు పేర్కొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు

**-పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**పటాన్‌చెరు, జనవరి 9, ప్రభాతవార్త:**
పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి ్మ, షాదీముబారక్ పథకాలు వరంగా మారాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గంపరిధిలోని అమీన్‌పూర్, రామచంద్రాపురం, గుమ్మడిదల, జిన్నారం, పటాన్‌చెరు రెవెన్యూ మండలాల పరిధిలోని 194 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఒకకోటి94లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు రాజు, వెంకటేష్, ఇమ్రాన్, ఆయామండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

నిరుపేదలకు మెరుగైనవైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తంలా ఉపయోగపడుతుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని సుల్తాన్‌పూర్‌కి చెందిన కటకం శాలిని గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. మెరుగైన వైద్యచికిత్స కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు శాలిని వైద్యానికి మూడులక్షల50వేల రూపాయలు మంజూరయ్యాయి. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శాలిని కుటుంబసభ్యులకు ఎల్ఓసి పత్రాలను అందజేశారు.

## మనూర్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన

**మనూర్, జనవరి 9, ప్రభాతవార్త:**
విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎఎస్ఐ తులసీరాం అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మనూర్‌లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఎఎస్ఐ తులసీరాం మాట్లాడుతూ మహిళలభద్రత కొరకు ప్రభుత్వం షీ టీంలను ఏర్పాటుచేసిందని గుర్తుచేశారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు, డ్రగ్స్, మద్యానికి దూరంగా ఉండాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులతో గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, మండలవిద్యాధికారి శెట్కార్ రాజశేఖర్, ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ జడ్పిహెచ్ఎస్‌లో మాక్ పార్లమెంట్



సిర్గాపూర్ పిఎంశ్రీ జడ్పిహెచ్ఎస్‌లో మాక్ పార్లమెంట్ దృశ్యం

**సిర్గాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని పిఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం మాక్ పార్లమెంట్ నిర్వహించారు. విద్యార్థులు కార్యక్రమంలో ఉత్సహంగా పాల్గొన్నారు. ప్రధాన మంత్రిగా లావణ్య, ఆయా శాఖల మంత్రులుగా అఫ్షా ఫరిన్, అక్షయ, వైష్ణవి, నవ్యశ్రీ, లక్ష్మి నరసింహ, ప్రణీత్, జ్ఞానేశ్వరర్, భానుప్రియలు వ్యవహరించగా ప్రతిపక్ష నేతగా అక్షయ, నిహారిక, కావ్య, శైలజ, పిఎం పిఏలుగా హరి ప్రియ, మధు ప్రియలు వ్యవహరించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.

## జాబ్ మేళాలో నియామకపత్రాల అందజేత



నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, జనవరి 9, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన మెగా జాబ్ మేళాలో విప్రో, రిలయన్స్, ఫస్ట్ సోర్స్, టాటా, ఎలక్ట్రానిక్స్, రేడియంట్, మెడిప్లేస్, యాక్సిస్ బ్యాంక్, స్టార్ పిక్, వివిపి లాంటి సుమారు 13 కంపెనీల హెచ్ఆర్‌లు కళాశాల మెగా జాబ్ మేళాలో పాల్గొని సుమారు 200మందికి శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలలో డిగ్రీ, డిప్లమా, ఇంజనీరింగ్, విద్యార్థులు పాల్గొని 79మంది ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం కళాశాల టిఎస్ కెసి ఆధ్వర్యంలో జరుగగా, కోఆర్డినేటర్ జె.విమల సమన్వయకర్తగా వ్యవహరించగా, అధ్యాపకులు డాక్టర్ ఎన్.యోగిబాబు, డాక్టర్ పనమ్‌కుమారి, డాక్టర్ మల్లిక, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ సుజాత శివదీప్తి, షరీఫ్ మియా, డాక్టర్ మంజుశ్రీ, కరుణకుమారి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అజయ్, అరుణ్, రవికుమార్, శివరాజ్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ రెడ్డి సర్పంచులకు సన్మానం

**-సన్మానం అందుకున్న 27మంది రెడ్డి సర్పంచులు**

**జహీరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని ఆయాగ్రామాల్లో సర్పంచులుగా ఎన్నికైన రెడ్డి సర్పంచులను తాలుకా రెడ్డిసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని సాయినివాస్‌లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోభాగంగా ముందుగా హేమారెడ్డి మల్లమ్మ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచులతోపాటు ఉపసర్పంచులను, వార్డుసభ్యులను సత్కరించి హేమారెడ్డి మల్లమ్మ చిత్రపటంతో రూపొందించిన మొమెంటోను బహూకరించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నేత ఎం.జైపాల్‌రెడ్డి, అతిథులుగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.రామకృష్ణరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, జహీరాబాద్, న్యాల్‌కల్ మండలాల కాంగ్రెస్ మండల అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, ఎంపి క్యాంప్ కార్యాలయ ఇంచార్జి శుక్లవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ మొగుడంపల్లి మండల అధ్యక్షులు సంజీవరెడ్డి, న్యాయవాదులు దత్తాత్రేయరెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, రెడ్డిసంఘం గౌరవ అధ్యక్షులు దశరథ్‌రెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు వీరారెడ్డి, కృష్ణరెడ్డి, సాయిరెడ్డి, విఠల్‌రెడ్డి, డాక్టర్ వివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పైసలిస్తేనే ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు

**సదాశివపేట, జనవరి 8, ప్రభాతవార్త:**
పైసలిస్తేనే ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు ఇస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ యాసీన్ ఆరోపించారు. గురువారం మునిపల్లి మండలం బుదేరా చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపూర్ గ్రామాన్ని ఆదర్శగ్రామంగా ప్రకటించినప్పటికీ అధికారులు పైసలకు కక్కుర్తి పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామ పంచాయతీకార్యదర్శినుంచి ప్రాజెక్ట్ అధికారి వరకు అవినీతికి పాలబడుతున్నారన్నారు. తాము కట్టిన ఇళ్లకు ఇనుప ఊచలు పక్కింటికి తగిలాయన్నసాకుతో బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తమ లాగే కట్టిన ఇళ్లకు ఎందుకు బిల్లులు చెల్లించారని పిడిని ప్రశ్నిస్తే జవాబు దాటవేస్తున్నారన్నారు. ఉన్నతధికారులకు చేయి తడపనిదే బిల్లులు రావని పంచాయతీ సెక్రటరీ రవి అనడం, అధికారుల అవినీతికి నిదర్శనం అన్నారు. తమ బిల్లుల కోసం ఏఈని అనేకసార్లు అడిగినా పట్టించుకోవడం లేదన్నారు. ఇకనైనా అధికారులు నిజాయితీగా పని చేయాలని, లేనియెడల మంత్రికి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని మహ్మద్ యాసీన్ అన్నారు.

# నూతన సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలకు శంకుస్థాపన

**-ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**



డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జనవరి 9, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణంలోని వివిధ మున్సిపల్ వార్డులలో నూతన సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలకు శుక్రవారం భూమిపూజ, ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ పట్టణంలో చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కారం చేయలేదని, గతంలోని బిఆర్ఎస్ నాయకులు పట్టణంలోని ప్రధానకాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ కాలువలు అవసరం ఉన్నా వేయకుండా కాలయాపన చేశారని, కాని మా ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఇకముందు కూడా నారాయణఖేడ్ పట్టణాన్ని నెంబర్ వన్ స్థానంలో ఉంచుతామని ఎమ్మెల్యే అన్నారు. పట్టణంలోని అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కావున రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అధిక మెజార్టీని ఇచ్చి నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, హౌసింగ్ అధికారులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ పట్టణ ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.